
సాక్షి
పశ్చిమగోదావరి
బుధవారం । 27 । మార్చి । 2024



వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

భీమవరం, పాలకొల్లు నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నేతలు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు.


8లో ▸



తనిఖీల్లో నగదు పట్టివేత

ఏలూరు జిల్లాలో ఎన్నికల అధికారులు మంగళవారం ఉంగుటూరు, బువ్వనపల్లిలో నిర్వహించిన తనిఖీల్లో రూ.2.58 లక్షల నగదు పట్టుబడింది.

8లో ▸



రంజాన్ వేళలు

	ఇఫ్తార్ బుధవారం (సాయంత్రం)	సహరి గురువారం (ఉదయం)
భీమవరం	6.22	4.43
ఏలూరు	6.25	4.40

న్యూస్‌రీల్

వలంటీర్లపై విమర్శలకు ప్రజలే బుద్ధిచెప్తారు



చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుగొండ: సంక్షేమాన్ని పేదలకు పారదర్శకంగా అందించిన వలంటీర్లపై టీడీపీ కూటమి నాయకులు విమర్శలు చేయడం దారుణమని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. మంగళవారం తూర్పుపాలెంలో కార్యలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. పేదలకు అండగా ఉంటున్న వలంటీర్లపై చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు ఆది నుంచి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వలంటీర్లలో అధిక భాగం మహిళలే ఉన్నారన్నారు. వారిని కించపరిచేలా విమర్శలు చేస్తున్నారన్నారు. జన్మభూమి కమిటీలను తీసుకు రావడానికి టీడీపీ నాయకులు ప్రణాళికాబద్ధంగా విమర్శలు చేస్తూ ప్రజల్లో అయోమయం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

వాహన తనిఖీల్లో రూ. లక్ష స్వాధీనం



తనిఖీల్లో పట్టుబడ్డ నగదుపై విచారిస్తున్న అధికారులు

వీరవాసరం: ఎన్నికల్లో విధుల్లో భాగంగా వీరవాసరం ప్రధాన రహదారిపై నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో గురువారం రూ.లక్ష నగదు స్వాధీనం చేసుకున్నారని తహసీల్దార్ సుశీల దేవి తెలిపారు. మాచవరం గ్రామానికి చెందిన గెద్దాడ సూరిబాబు కారులో రూ.లక్ష తీసుకొని వెళ్తుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ స్వాధీనం చేసుకుంది. పంచనామా నిర్వహించి నగదును కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున రూ.50,000కి మించి నగదును వెంట తీసుకెళ్లవద్దన్నారు.

పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సాగాలి

భీమవరం (ప్రకాశంచౌక్): ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ఎన్నికల కమాండ్ కంట్రోల్ సిబ్బందితో కలెక్టర్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు, వారి వినతుల స్వీకరణకు వివిధ వ్యవస్థలను అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల ప్రక్రియపై నిరంతర నిఘా కోసం, వివిధ విభాగాలతో ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. సీ విజిల్ యాప్‌తో పాటు ఓటర్ హెల్ప్‌లైన్ 1950, జిల్లాస్థాయి కాల్ సెంటర్ 08816-299616, 08816-299617, 08816-299618కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదులు, వినతులను తక్షణమే సంబంధిత అధికారులకు పంపి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కర్ రావు, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి బోటనీ, జువాలజీ, కామర్స్ మూల్యాంకనం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఇటీవల నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి బోటనీ, జువాలజీ, కామర్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 28 నుంచి ప్రారంభించాల్సి ఉండగా ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 27 నుంచే ప్రారంభించనున్నట్లు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కన్వీనర్ బీ.ప్రభాకర రావు ఒక ప్రకటనలో తెలిపారు. మూల్యాంకన శిబిరం స్థానిక కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమవుతుందన్నారు. జిల్లాలోని ప్రతి కళాశాల నుంచి బోటనీ, జువాలజీ, కామర్స్ సబ్జెక్టుల ఎగ్జామినర్లను ప్రిన్సిపాల్స్ తప్పనిసరిగా హాజరయ్యేలా రిలీవ్ చేయాలని ఆదేశించారు. ఎగ్జామినర్లు బుధవారం ఉదయం 10 గంటలకు ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రిపోర్ట్ చేయాలని సూచించారు. బోటనీ, జువాలజీ, కామర్స్ సబ్జెక్టులకు స్క్రూటినైజర్లు ఈ నెల 28న రిపోర్ట్ చేయాలని సూచించారు. రిపోర్ట్ చేయని ఒక్కొక్క ఎగ్జామినర్‌కు రోజుకు రూ. 1000 చొప్పున కళాశాల యాజమాన్యానికి జరిమానాగా విధించాలని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

వంతులవారీ.. ఏపుగా వరి



వీరవాసరం మండలం తోకలపూడిలో కోతకు సిద్ధమవుతున్న దాళ్వా పంట

భీమవరం: జిల్లాలోని దాళ్వా సాగుకు వంతులవారీగా సాగునీటి సరఫరా రైతులకు వరంగా మారింది. గతంలో ఎన్నడూలేని విధంగా వరి ఏపుగా పెరగడంతో పాలు పెద్దగా చీడపీడలు ఆశించకపోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 20 మండలాల్లో దాదాపు 2.20 లక్షల ఎకరాల్లో దాళ్వా నాట్లు వేయగా తాడేపల్లిగూడెం, పెంటపాడు, వీరవాసరం తదితర మండలాల్లో ముందుగా నాట్లు వేసిన ప్రాంతాల్లో పంట కోతకు సిద్ధమవుతోంది. భీమవరం, ఆకివీడు, పాలకొల్లు, పెనుగొండ, నరసాపురం వ్యవసాయ సబ్ డివిజన్ల పరిధిలోని వరి పంట పాలుపోసుకునే దశలో, మరికొన్ని చోట్ల ఈనిక దశలో ఉన్నాయి.

వంతులవారీ విధానంతో మేలు

దాళ్వా నాట్లు ప్రారంభమైన తరువాత కొన్నిచోట్ల కాలువ శివారు భూములకు నీటి ఎద్దడి ఏర్పడింది. దీంతో వ్యవసాయ, నీటిపారుదల శాఖాధికారులు సాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వంతులవారీ విధానం అమలుచేయడంతో రైతులు నీటి ఎద్దడిని ఎదుర్కొని ఊపిరి పోసుకున్నారు. వంతుల వారీ విధానం కారణంగా పైరుకు అవసరమైన మేరకు మాత్రమే నీటిని అందించడంతో పైరు ఎక్కువగా పిలకలు తొడిగి మంచి దిగుబడి వస్తుంది. దీనికితోడు ఎలుకల బెడద, క్రిమికీటకాలు అంతగా లేకపోవడంతో పెట్టుబడుల ఖర్చు తగ్గాయి.

ఈనిక దశలో నీరు తప్పనిసరి :

వరిపైరుకు వంతులవారీ విధానం కారణంగా నీరు సక్రమంగా అందడంతో పైరు సక్రమంగా పెరిగి చేనంతా ఒకేసారి ఈనిక పూర్తిచేసుకుంటోంది. దీని వల్ల గింజల్లో తప్పలు తగ్గి దిగుబడి పెరుగుతుంది. పైరు ఈనిక దశలో చేలలో నీరు తప్పనిసరిగా ఉండేలా రైతులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖాధికారులు చెబుతున్నారు. ఈనిక దశలో సమృద్ధిగా నీరు ఉండేలా చూసుకోవాలంటున్నారు. అంతేగాకుండా చిరుపొట్టదశలో పైరుకు తప్పనిసరిగా ఎకరాకు 20 కిలోల పొటాష్, 15 కిలోల యూరియా వేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. పొటాష్ వాడకం వల్ల గింజలు గట్టిగా, నాణ్యంగా ఉండడమే గాక వరి ఆకులు గరుకుగా మారడంతో కాండం తొలుచుపురుగు, సుడిదోమ వంటి తెగుళ్లు ఆశించవని చెబుతున్నారు.

సమన్వయంతో పనిచేయాలి



జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఈనిక పూర్తికాగా కొన్నిచోట్ల ఈనిక, పొట్టదశలో ఉంది. వాతావరణం అనుకూలంగా ఉండడంతో వరి ఏపుగా పెరిగి పంట ఆశాజనకంగా ఉండే అవకాశముంది. ఈనిక దశలో రైతులకు నీటి ఎద్దడి లేకుండా నీటి పారుదలశాఖాధికారులతో సమన్వయంతో పనిచేయాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించాం.

– జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, భీమవరం

జగనన్న ప్రభుత్వాన్ని కాపాడుకుందాం



రావిపాడులో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కొట్టు

పెంటపాడు: ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించేందుకు మేలు చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని కాపాడుకుందామని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రావిపాడులో గ్రామస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. తెలుగుదేశం కోసం పవన్ కల్యాణ్ జనసేన పెట్టారని ఎద్దేవా చేసారు. జనసేన రాజకీయ పార్టీ కాదని, షామియానా పార్టీ అన్నారు. గూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేలా మల్టీ స్పెషాలిటీ పిల్లల ఆసుపత్రి, రూ. 6 కోట్ల నిధులతో కాపు భవన్ తదితర పనుల కోసం ప్రత్యేక ప్రణాళిక ముఖ్యమంత్రికి అందించినట్లు తెలిపారు. కొండేపాడు, రావిపాడుకు చెందిన నాయకులు గూడూరి సూర్యనారాయణ, కట్టా రంగబాబు, జెడ్పీటీసీ ఉప్పులూరి వరలక్ష్మి, సొసైటీ నాయకులు ద్వారబంధం శ్రీను, కొలనువాడ అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

భీమవరం: జిల్లా వ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన పదో తరగతి పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వి.రమణ తెలిపారు. జీవ శాస్త్ర పరీక్షకు 21,989 మంది విద్యార్థులకు 21,228 మంది హాజరయ్యారని తెలిపారు. ఎస్ఎస్‌సీ (ఏపీఓఎస్ఎస్) సాంఘిక శాస్త్రం పరీక్షకు 659 మంది విద్యార్థులకు 576 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఇంటర్మీడియట్ (ఏపీఓఎస్ఎస్) రసాయన శాస్త్ర పరీక్షకు 1567 మంది విద్యార్థులకు 1417 మంది విద్యార్థులు హాజరు కాగా, 150 మంది గైర్హాజరయ్యారన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.

26,542 మంది హాజరు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఆరో రోజు మంగళవారం జీవ శాస్త్రం పరీక్షకు మొత్తం 24,131 మంది రెగ్యులర్ విద్యార్థులకు 23,434 మంది హాజరయ్యారు. 697 మంది గైర్హాజరయ్యారు. ఒకసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు 5285 మందికి 3108 మంది హాజరు కాగా 2177 మంది గైర్హాజరయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 40 పరీక్షా కేంద్రాలను, జిల్లా స్థాయి పరిశీలకులు 6 కేంద్రాలను, జిల్లా విద్యాశాఖాధికారి 4 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ 3 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులూ నమోదు కాలేదని విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం తెలిపారు.

జగన్ ప్రజల మనసులు గెలిచారు



ఉండిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్



పెదమైనవానిలంకలో ఓట్లు అభ్యర్థిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

ఉండి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాజకీయాలకు అతీతంగా నిజాయతీతో సంక్షేమ పథకాలు అందించి ప్రజల మనసులు గెలుచుకున్నారని ఉండి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మంగళవారం ఉండి కూర్మారావుపేట, గొడపేటల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల రాజకీయాలు చేయాలనుకునే వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మనకు మంచి చేసిన జగనన్నకు మంచిచేద్దామని, మరోసారి ఆయనను సీఎం పీఠంపై కూర్చోపెట్టాలని, అందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అడుగుతుంటే ప్రజలు అందిస్తున్న అపూర్వ స్వాగతానికి సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉండిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేయడం నూటికి నూరుశాతం గ్యారంటీ అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జడ్పీటీసీ రణస్థుల కనకదుర్గ, సర్పంచ్ సౌజన్య బెనర్జీ, ఉప సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్ వర్మ, జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, యేడిద వెంకటేశ్వరరావు, రణస్థుల మహంకాళి, ఎంపీటీసీ వీరమల్లు సత్యవతి, కమతం బెనర్జీ, కరిమెరక చంద్రబాబు, కరిమెరక మల్లిఖార్జున, కరిమెరక శివనాగరాజు, గలావిల్లి ధనుంజయ, రాయి సతీష్,శేషాద్రి శ్రీను, మునుకోలు సింహాచలం, గుండాబత్తుల సుబ్బారావు, అంగర రాంబాబు, వెంకటాచార్యులు,బడుగు బాలాజీ పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలి

నరసాపురం రూరల్: మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలని చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం నరసాపురం మండలంలోని పెదమైనవానిలంక గ్రామంలో గడప గడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తాము వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నామంటూ మద్దతు తెలిపారు. గ్రామంలో పలు చోట్ల ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామానికి చెందిన వైసీపీ నేతలు ప్రసాదరాజుకు ఘనంగా స్వాగతం పలికారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ఐదేళ్ల కాలంలో ఒక పక్క సంక్షేమాన్ని, మరోపక్క అభివృద్ధిని అందించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదే నన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తొలి రెండేళ్లలో కరోనాతో ఇబ్బందులను ఎదుర్కొన్న అభివృద్ధి, సంక్షేమాన్ని ఎక్కడా విస్మరించలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. పలుచోట్ల మహిళలు, గ్రామస్తులతో కలిసి మాట్లాడారు. ప్రచారంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, జెడ్పీటీసీలు బొక్కా రాధాకృష్ణ, బాపూజీ, బందన పూర్ణ చంద్రరావు, అంద్రాజు చల్లారావు, ఒడుగు జనార్దనరావు, తిరుమాని వెంకటేశులు, దొంగ మురళీకృష్ణ, కొల్లాటి నాగరాజు, తిరుమాని తాతారావు, తిరుమాని పనసరాముడు, సంకరపు వెంకటరాజు, ఒడుగు సత్యనారాయణ, ఒడుగు జనార్ధన, తిరుమాని కాంతారావు, నాటిన కొండయ్య వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నరసాపురం నియోజకవర్గం పార్టీ శ్రేణులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలుద్దాం

ఆచంట వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శ్రీరంగనాథరాజు



ఆచంట మండలం శేషమ్మ చెరువులో ప్రచారం చేస్తున్న శ్రీరంగనాథరాజు



పాలకొల్లు మండలం చింతపర్రులో ప్రచారం నిర్వహిస్తున్న గుడాల గోపి

పెనుగొండ: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల ఇంటికే సంక్షేమం పారదర్శకంగా అందించారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం ఆచంట మండలం శేషమ్మ చెరువు, పెనుగొండ మండలం కొఠాలపర్రు, సోమరాజు చెరువుల్లో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు, వృద్ధులు అడుగడుగునా నీరాజనం పలికారు. సంక్షేమం అభివృద్ధి పనులను గతంలో ఎన్నడూ లేని విధంగా అందించారంటూ ప్రజలు స్వాగతం పలికారు. సీఎం జగన్ ఇబ్బందులు ఎదురైనా సంక్షేమాన్ని అమలు చేశారన్నారు. చంద్రబాబు పాలన ప్రజలకు తెలుసని, సంక్షేమానికి కోతలు విధించే నైజం చంద్రబాబుదన్నారు. రైతు రుణమాఫీ ఎగ్గొట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. నమ్మిన వారిని మోసం చేయడంలో ఘనుడన్నారు. చంద్రబాబుకు బుద్ధి చెప్పి సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు పోడూరి గోవర్ధన, కర్రి గౌరీ సుభాషిణీ, వైస్ ఎంపీపీలు పాలపర్తి సుబ్రహ్మణ్యం, తోలేటి శ్రీను, కార్పొరేషన్ డైరక్టర్లు మామిడిశెట్టి కృష్ణవేణి, బొక్కా అరుణ, కర్రి వేణుమాధవ రెడ్డి, పోతుమూడి రామచంద్రరావు, సర్పంచ్‌లు జక్కంశెట్టి శ్రీరాములు, జక్కంశెట్టి చంటి, నల్లారి సత్యనారాయణ, సుంకర సీతారామ్, మట్టా కుమారిలు పాల్గొన్నారు.

ప్రజలందరూ మెచ్చేలా సంక్షేమ పాలన

పాలకొల్లు అర్బన్: ప్రజలందరూ మెచ్చేలా సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. పాలకొల్లు మండలం చింతపర్రులో మంగళవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. నేతన్ననేస్తం ద్వారా తమకు ఏడాదికి రూ.24వేలు అందిస్తున్నారని పలువురు లబ్ధిదారులు చెప్పారు. రానున్న కాలంలో సీఎం మరింత సంక్షేమంతో కూడిన పాలన అందిస్తారని వివరించారు. గుడాల గోపి మాట్లాడుతూ నిమ్మల ఓటమి ఖాయమని తెలిసి కులాల మధ్య చిచ్చుపెడుతున్నారని మండిపడ్డారు. అవినీతి డబ్బుతో నిమ్మల ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ సంఘాల వద్దకు వెళ్లి చిచ్చుపెట్టేలా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. స్వచ్ఛమైన పాలనను అందిస్తున్న సీఎం జగన్‌కి మద్దతుగా నిలవాలన్నారు. సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు, ఉప సర్పంచ్ పెన్మెత్స రామకృష్ణంరాజు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, గ్రామ పార్టీ నాయకులు పెన్మెత్స రామరాజు, చల్లా సాంబయ్య, తాళం రవి, అంగర రమేష్, శిర్రా రవి, రెడ్డిమాసు నాగేంద్ర, సూరిబాబు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

కలెక్టర్ సుమిత్ కుమార్



నీటి ఎద్దడిపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం (ప్రకాశంచౌక్): వేసవికాలంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా శివారు ప్రాంతాలకు కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాలులో వేసవిలో తాగునీటి సరఫరాకు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. తాగునీటి సరఫరాకు మే, జూన్ ఎంతో కీలకమైనవి, కాలువలు కట్టేసే లోపు అన్ని తాగునీటి చెరువులను పూర్తిగా నింపాలని ఆదేశించారు. తాగునీటి పనులు అత్యవసర జాబితాలోనివని, ఎన్నికల నియమావళి మినహాయింపు ఉందన్నారు. తాగునీటి సరఫరా కోసం అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వెంటనే ఇస్తారని, ఎక్కడా నీటి ఎద్దడి ఎదురుకాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు సంబంధించి ఎలాంటి పరిస్థితి ఎదురైనా నిత్యం అప్రమత్తంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లా శివారు ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి నీటి సరఫరా చేయాలన్నారు. ఆయా మండలాల పరిధిలో అవసరమైన చోట చేతిపంపుల మరమ్మతులు చేపట్టాలన్నారు. ఎక్కడైనా నీటి సరఫరా జరగకపోతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.

నీటి ఆదాపై అవగాహన కల్పించాలి

జల్ జీవన్ మిషన్ కింద చేపడుతున్న పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఏ ఫిర్యాదు వచ్చినా, ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఉందని తెలిసినా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోర్‌వెల్స్ వేయించాలని, అదనపు బోర్లు వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి వృథాపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సేవ్ వాటర్ క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలన చేసి తాగు నీటి సరఫరాకు సంబంధించి ఏవైనా మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. వేసవిలో ఎలాంటి డయేరియా కేసులు రాకుండా పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని, డ్రెయిన్లు శుభ్రంగా ఉంచాలన్నారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అన్ని వాటర్ ట్యాంకుల క్లీనింగ్ వెంటనే చేపట్టి సంబంధిత రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. సమావేశంలో ఇరిగేషన్ ఈఈ దక్షిణామూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ బీఈ నాగేశ్వరరావు, భీమవరం మున్సిపల్ కమిషనర్ శ్యామల, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తాం



మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య

తాడేపల్లిగూడెం రూరల్: రబీ ధాన్యానికి రైతులకు మద్దతు ధర కల్పిస్తామని తాడేపల్లిగూడెం ఆర్డీఓ కె.చెన్నయ్య అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సివిల్ సప్లయీస్ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ చెన్నయ్య మాట్లాడుతూ వచ్చేనెల మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన పరికరాలను రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామన్నారు. రైతులకు అవసరమైన 9 లక్షల గోనె సంచులను వచ్చేనెల 7వ తేదీకల్లా ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచాలని రైస్ మిల్లర్లకు సూచించారు. తహసీల్దార్ బి.మురళీకృష్ణ, ఏడీఏ పి.మురళీకృష్ణ, ఏఓ ఆర్ఎస్ ప్రసాద్, సీఎస్ డీటీ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

వలంటీర్లపై వ్యాఖ్యలు దుర్మార్గం



మాట్లాడుతున్న చీకటిమిల్లి మంగరాజు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీలో నీతి, నిజాయతీగా ప్రజలకు సేవలు అందిస్తున్న వలంటీర్లను టీడీపీ నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి తీవ్రవాదులుగా, టెర్రరిస్టులుగా వ్యాఖ్యానించడం దుర్మార్గమని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు చీకటిమిల్లి మంగరాజు ఖండించారు. పట్టణంలోని అంబేడ్కర్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మంగరాజు మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో ఉదయం 6 గంటలకు వెళ్లి అవ్వ, తాతలకు పింఛన్లు అందిస్తున్నారని, కరోనా సమయంలో వలంటీర్లు అందించిన సేవలు ఎంతో విలువైనవి అని కొనియాడారు. అటువంటి వలంటీర్లను దేశద్రోహులు, టెర్రరిస్టులు అంటూ దుర్మార్గంగా మాట్లాడటం సరికాదని, సుధీర్‌రెడ్డి బేషరతుగా వలంటీర్లుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేయడమే జగన్ లక్ష్యం

- ఎమ్మెల్యే గ్రంధి, పాలకొల్లు ఇన్‌చార్జి గోపీ వెల్లడి
- వైఎస్సార్ సీపీలోకి వెల్లువలా చేరికలు



భీమవరంలో పార్టీలో చేరుతున్న వారికి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



అభిరుచి రఘును పార్టీలోకి ఆహ్వానిస్తున్న గ్రంధి శ్రీనివాస్



యాళ్లవానిగరువులో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న గుడాల గోపి



చింతపర్రులో పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి స్వాగతం పలుకుతున్న గుడాల గోపి

భీమవరం: ప్రజలకు మేలు చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 18వ వార్డుకు చెందిన సుమారు వంద మంది రెల్లి కులస్తులు కోడె విజయలక్ష్మి యుగంధర్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్ సీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేశారన్నారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసి తద్వారా వారి జీవన భృతికి ఆటంకం లేకుండా చేసిన ఘనత సీఎం వైఎస్‌జగన్‌కే దక్కుతుందన్నారు. గత ఐదేళ్లలో భీమవరం నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలోనే అభివృద్ధిపరంగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దానని, రాబోయే రోజుల్లో మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి ప్రజలు తనకు పూర్తిగా మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు భవిష్యత్తులో కూడా కొనసాగాలంటే కచ్చితంగా ప్రజలంతా తిరిగి ఆయనను ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారిలో నీలాపు తిరుపతమ్మ, నీలాపు జ్యోతి, జలగడుగుల మణి, తులసి ధనలక్ష్మి, ధనాల చిన్నమ్మ, ధనాల ధనలక్ష్మి, బంగారు రాజేశ్వరి, మాడుగుల గన్నమ్మ, ధనాల లీలావతి, ధనాల పెద్దింట్లమ్మ, సోమధుల జానకి, ధనల వెంకటమ్మ తదితరులు భారీ ఎత్తున పార్టీలో చేరారు. పార్టీ పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, నీలాపు వెంకట్, నీలాపు విజయ నాగలక్ష్మి, కోడె సతీష్, చెల్లబోయిన సూర్య ప్రకాష్, గాదిరాజు రామరాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి అభిరుచి రఘు

భీమవరం టీడీపీలో కీలకపాత్ర పోషిస్తున్న రుద్రరాజు రఘురామరాజు (అభిరుచి రఘు)మంగళవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే గ్రంధి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలంటే కచ్చితంగా ప్రతి ఒక్కరు వైఎస్సార్ సీపీలో చేరాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేయడానికి రఘు వైఎస్సార్ సీపీలో చేరడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఎస్ రాజు, చెలంకూరి వీర వెంకట సత్యనారాయణ (సీవీ) పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి) కోరారు. పాలకొల్లు మండలం యాళ్లవానిగరువు, చింతపర్రు గ్రామాల్లో మంగళవారం పలువురు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ విజయం కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకుంటానన్నారు. నామినేటెడ్, పార్టీ పదవుల్లో వీరికి ప్రాధాన్యత కల్పిస్తానని హామీ ఇచ్చారు. పాలకొల్లులో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేసి సీఎం వైఎస్ జగన్‌కు బహుమతిగా ఇద్దామన్నారు. యాళ్లవానిగరువు వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఊసల శాంతరాజు, గంటి పెద్దిరాజు, కాటిక ఏసు, కాటిక స్వర్ణకుమారి, గోగి నాగేశ్వరరావు, విల్లూరి జయవర్దన్, నెలపాటి నాని, నెలపాటి యాకోబు, పి.సత్యనారాయణ తదితరులు పార్టీలో చేరారు. అలాగే చింతపర్రులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉండ్రాజవరపు వెంకటేశ్వరరావు, గుమ్మాపు గురవయ్య, తోట రాజేష్, తోకల జ్ఞానబాబు, ఏలేటి కృష్ణ, బి.చిరంజీవి, దిద్దే మోహన్‌తో పాటు 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యులు నడపన గోవిందరాజుల నాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ పెన్మెత్స వెంకట సూర్యనారాయణరాజు, నక్కా ఇర్మియా రాజు, నల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిజానికి నిలువుటద్దం సీఎం జగన్

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి



తణుకులో పార్టీలో చేరిన వారితో కలిసి నడుస్తున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: నిజానికి నిలువుటద్దంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారు కాబట్టే ఇతర పార్టీల నుంచి భారీగా వైఎస్సార్‌సీపీలోకి చేరికలు జరుగుతున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకులోని 25, 27, 30 వార్డుల నుంచి వచ్చిన 200ల మంది టీడీపీ, జనసేన పార్టీల కార్యకర్తలు మంగళవారం మంత్రి కారుమూరి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేదరిక శాతం గణనీయంగా తగ్గడంతో పాటు, చంద్రబాబు హయాంలో 15వ స్థానంలో ఉన్న విద్యారంగం నేడు నంబర్ 1 స్థానానికి చేరిందంటే ఏపీలో విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత విలువేంటో తెలుస్తుందని అన్నారు. ప్రతిపక్ష కూటమిని జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇరకాటంలో పడేస్తున్నాయని వాటిని పక్కదారి పట్టించేందుకు కొత్తగా వలంటీర్ల వ్యవస్థపై దుష్ప్రచారానికి తెరతీస్తూ మైండ్ గేమ్ ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి కారుమూరి కండువా కప్పి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ విజయానికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు వీరమల్లు ఫణీంద్రకుమార్, తణుకు పట్టణ యువజన విభాగం అధ్యక్షులు చేశెట్టి లలితా శంకర్, ఉపాధ్యక్షులు కారుమంచి యోహాన్, కొల్లి బాబు, భూపతిరాజు రామకృష్ణంరాజు, జిలాని, అనపర్తి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో శ్రీశ్రీ కవిత్వంపై వెబినార్



శ్రీశ్రీ కవిత్వంపై వెబినార్‌లో మాట్లాడుతున్న వక్తలు

మధురానగర్ (విజయవాడ సెంట్రల్): సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరి నీరజ ఆధ్వర్యంలో యుగకవి శ్రీశ్రీ కవిత్వంపై వెబినార్ నిర్వహించారు. భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ।శ్రీశ్రీ కవిత్వం – నేటి ప్రాసంగికత₹ అనే అంశంపై ప్రధాన ఉపన్యాసం చేశారు. ।తన పేరు కొంచెమైనా తన ఊరు మాత్రం ప్రపంచం₹ అని ప్రసిద్ధి పొందిన శ్రీశ్రీ ×1930 దాకా కవిత్వం నన్ను నడిపించింది, తర్వాత కవిత్వాన్ని నేను నడిపించాను₹ అంటూ ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించిన మహాకవి అని వివరించారు. ×మహాప్రస్థానం₹, ।జయభేరి₹ అనే ప్రసిద్ధ కవితల ద్వారా శ్రీశ్రీ ఆశించిన సమసమాజాన్ని, అందుకోసం కర్తవ్యబోధనను ఆలోచనాత్మకంగా విశ్లేషించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ నీరజ మాట్లాడుతూ సగటు మనిషి సమస్యలను ప్రతిభావంతంగా, ఆలోచనాత్మకంగా చిత్రించి తెలుగు కవిత్వాన్ని కొత్త పుంతలు తొక్కించిన శ్రీశ్రీ యుగకవి అని కొనియాడారు. విద్యార్థులందరూ శ్రీశ్రీ కవిత్వంపై అధ్యయనం చేయాలని కోరారు. నరసరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కాకాని సుధాకర్ శ్రీశ్రీ ప్రసిద్ధ కవితలను ఆలపించారు. కంచికచర్ల కళాశాల విద్యార్థులు నవ్య, సుసన్న, మాధురి, భీమవరం కళాశాల విద్యార్థులు మంజు, సౌమ్య తాము ఇష్టపడే శ్రీశ్రీ కవితలను ఆలపించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ, అధ్యాపకులు అరుణ, ధనలక్ష్మి, సుధారాణి, ప్రసాదరావు, కంచికచర్ల – భీమవరం కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంచుకున్న రంగంలో రాణించాలి



ఏపి నిట్‌లో మాట్లాడుతున్న జేఎన్‌టీయు రిజిస్ట్రార్ సుమలత

తాడేపల్లిగూడెం: విద్యార్థులు ఎంచుకున్న రంగానికి వన్నెతేవాలని జేఎన్‌టీయు రిజిస్ట్రార్ డాక్టర్ సుమలత పిలుపునిచ్చారు. సాంకేతికత, మహిళా సాధికారత అనే అంశంపై మంగళవారం నిట్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ, వ్యాపార, శాస్త్ర, సాంకేతిక రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తూ దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అమ్మాయి, అబ్బాయి అనే వ్యత్యాసం చూపకుండా ఇద్దరూ సమానమే అన్న భావన ఇంటి నుంచే మొదలవ్వాలన్నారు. ప్రతి విద్యార్థిని స్వశక్తితో, స్వేచ్ఛగా ఆలోచనలు చేస్తూ ఎంచుకున్న రంగానికి వన్నె తీసుకురావాలన్నారు. మహిళల రక్షణ కోసం ఎన్నో యాప్‌లు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని , నైపుణ్యాలను విద్యార్థులు మెరుగుపర్చుకోవాలన్నారు. ఫ్యాకల్టీ ఇన్‌చార్జి రాజేశ్వరరెడ్డి, డాక్టర్ హిమబిందు, కృష్ణప్రియ పాల్గొన్నారు. నేచర్ వాల్యూ ఎడ్యుకేషన్ క్లబ్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

‘సువిధ’ దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): ఎన్నికల ప్రచారానికి సంబంధించి వివిధ అనుమతులకోసం సువిధ పోర్టల్‌లో అందిన దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి అనుమతులు జారీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై రిటర్నింగ్ అధికారులు, సంబంధిత నోడల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సువిధ పోర్టల్ ద్వారా రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి సంబంధించి అనుమతి కోరుతూ చేసిన అభ్యర్థనలను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి జాప్యం లేకుండా అనుమతులు జారీ చేయాలన్నారు. ఈ విషయంలో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, సంబంధిత అధికారుల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా నగదు, మద్యం, బహుమతులు వంటివి అక్రమ రవాణా కాకుండా నిఘా బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. సంబంధిత రిటర్నింగ్ అధికారులు కూడా తనిఖీలను పరిశీలించాలన్నారు.

టీడీపీ ప్రచారంలో పాల్గొన్న ఉపాధ్యాయుడి సస్పెన్షన్

ఏలూరు (ఆర్ఆర్‌పేట)/చింతలపూడి: టీడీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉపాధ్యాయుడిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం మంగళవారం ఉత్తర్వులిచ్చారు. చింతలపూడి నగర పంచాయతీ భట్టువారిగూడెంలో జరిగిన టీడీపీ ప్రచార కార్యక్రమంలో చింతలపూడి మండలం కంచనగూడెం మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్పెషల్ గ్రేడ్ టీచర్ కపిలవాయి చెంచెం రాజు బహిరంగంగా పాల్గొన్నట్లు ఫిర్యాదులందాయి. ఇది వాస్తవమని తేలడంతో అతడిని విధుల నుంచి తొలగించారు.

ఎన్నికల కంట్రోల్ రూమ్ పరిశీలన

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రలోభాలకు ఆస్కారం లేకుండా ఎన్నికలను నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ ఎంసీఎంసీ హాల్‌లో ఏర్పాటుచేసిన ఎఫ్ఎస్‌టీ వాహనాల జియో ట్రాకింగ్ విభాగాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణకు 19 వాహనాలను ఏర్పాటు చేసి వాటిని పర్యవేక్షిస్తామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్రియాశీలకంగా పనిచేస్తున్నాయన్నారు. ఎన్నికల కోడ్ మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తరలిస్తే స్వాధీనం చేసుకుంటామన్నారు. డీఆర్వో జె.ఉదయభాస్కరరావు, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ ఉన్నారు.

తనిఖీల్లో రూ.2.58 లక్షల నగదు పట్టివేత

ఉంగుటూరు: ఏలూరు జిల్లాలో ఎన్నికల అధికారులు మంగళవారం ఉంగుటూరు, బువ్వనపల్లిలో నిర్వహించిన తనిఖీల్లో రూ.2.58 లక్షల నగదు పట్టుబడింది. వివరాల్లోకి వెళితే.. జేసీ డి.లావణ్యవేణి పర్యవేక్షణలో ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఖాజావల్లీ, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటశివయ్య ఉంగుటూరు చెక్‌పోస్టు వద్ద నిర్వహించిన ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో రూ.53,500 నగదును పట్టుకున్నారు. అలాగే గణపవరం మండలం మొయ్యేరు వద్ద జరిపిన తనిఖీల్లో రూ.55 వేల నగదును పట్టుకున్నారు. ఎన్నికల కోడు అమలులో ఉన్నందున వాహనాలలో, ద్విచక్రవాహనాల్లో వెళ్లే వారు రూ.50 వేల కంటే ఎక్కువ నగదు వెంట తీసుకువెళ్ల రాదని స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండా పరిమితికి మించి నగదు తరలిస్తే స్వాధీనం చేసుకుంటామని జేసీ హెచ్చరించారు. ఇప్పటివరకు ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చిన తరువాత ఉంగుటూరు నియోజకవర్గంలో రూ.8.50 లక్షల నగదు సీజ్ చేసినట్లు ఆర్వో ఖాజావలి చెప్పారు. నియోజకవర్గంలో 8 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 4 చెక్‌పోస్టులు, నాలుగు స్టాటిక్ సర్వెలైన్స్ బృందాలు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నాయన్నారు.

బువ్వనపల్లిలో రూ.1.50 లక్షల నగదు సీజ్

నిడమర్రు: బువ్వనపల్లిలో మంగళవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.1.50 లక్షల నగదును సీజ్ చేసినట్లు నిడమర్రు ఎస్సై ఆర్.శ్రీను తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఎఫ్ఎస్‌టీ టీమ్ ఇన్‌చార్జి ఎస్‌కే హబీబ్ బాషా, డీఏఓ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తుండగా బువ్వనపల్లి సత్యనారాయణపురం దుర్గమ్మ గుడి వద్ద ఉంగుటూరు మండలం సీతారాంపురం నుంచి భీమవరం వైపు వెళుతున్న కారులో ఎంటువంటి పత్రాలు లేని రూ.1.50 లక్షల నగదును నడింపల్లి రాజన్‌రాజు వద్ద నుంచి స్వాధీనం చేసుకుని సీజ్ చేసి ఏలూరు ట్రెజరికి పంపించామని ఎస్సై చెప్పారు.

ట్యాంకు పైనుంచి పడి కార్మికుడి మృతి

పెదవేగి: కొప్పులవారిగూడెంలో నిర్మాణంలో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకు పై నుంచి పడి కార్మికుడు మృతిచెందాడు. వీఆర్వో సత్యనారాయణ ఫిర్యాదు మేరకు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ కేసు నమోదు చేశారు. కొప్పులవారిగూడెంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టగా పెదపాడు మండలం ఏపూరుకి చెందిన తోట శ్రీను నిర్మాణ పనులకు వస్తున్నాడు. ఈ క్రమంలో ట్యాంకు పైభాగంలో మంగళవారం సెంట్రింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.

క్లుప్తంగా

నీటి నిల్వలు లేకుండా చూడాలి



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): డ్రై డే, ఫ్రైడేలో కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 28, 32, 34,35 వార్డుల్లో దోమల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణరావు మాట్లాడుతూ పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కీటక జనిత ప్రదేశాలను మున్సిపల్ శానిటరీ సిబ్బంది గుర్తించి కీటక నియంత్రణ చర్యలపై సూచనలు చేశారు. జ్వరము కేసులకు ప్రాథమిక పరీక్షలు చేసి, వైద్య బృందాలకు జ్వరాలపై సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు వై.సుజాత, ఎం.మంగతయారు, వార్డు ఆరోగ్య కార్యదర్శులు, ఆశాలు, ఆరోగ్య సహాయకులు కాంతారావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

31 మంది వృద్ధులకు ఉచిత వైద్య సేవలు



తణుకులో వైద్యశిబిరం నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు

తణుకు అర్బన్: సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సజ్జాపురం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక రాష్ట్రపతి రోడ్డులోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్యులు డాక్టర్ భూపతిరాజు రమేష్‌చంద్రబాబు 31 మందికి వైద్యసేవలందించారు. ముందుగా వృద్ధులకు బీపీ, సుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు వైద్యసలహాలు, ఆహార అలవాట్లలో పాటించాల్సిన నియమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అడ్డాల సత్యనారాయణ, సజ్జాపురం శాఖ కార్యదర్శి కోసూరి గాంధీ, సభ్యులు ఇవటూరి లక్ష్మణరావు, చేబ్రోలు సాధు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ పూజలు



దర్శిపర్రులో నూతనంగా నిర్మించిన సుందర రామాలయం

పెంటపాడు: మండలంలోని దర్శిపర్రు గ్రామంలో సీతారామాంజనేయ దేవస్థానం జీర్ణోద్ధరణ పునః ప్రతిష్ఠాపన మహోత్సవాలు, హోమాలు, గత రెండు రోజుల నుంచి వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా యాగశాలలో మంగళవారం నూతనంగా నిర్మించిన ఆలయంలో నూతన విగ్రహాలకు క్షీరాదివాసము, హోమాలు, చతుర్వేద పారాయణం, విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడెంకు చెందిన పలువురు ప్రముఖులు స్వామివార్లను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలను ఆలయ పర్యవేక్షకులు పరిశీలించారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో జిల్లా మహిళా సంఘం, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వేంకటేశ్వరస్వామి గానామృతంతో స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాతూరు లక్ష్మీనరసింహస్వామి సత్సంగ సభ్యులు పాల్గొన్నారు. ఆర్యవైశ్యులు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వాసవి ఆధ్వర్యంలో..

వాసవి జిల్లా మహిళా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షురాలు ఆలపాటి అచ్యుత లక్ష్మి ఆధ్వర్యంలో బ్రహ్మకుమారీస్ సంస్థకు రూ. 5 వేలు సేవా కార్యక్రమాలు నిమిత్తం అందజేశారు. అదే విధంగా దువ్వాడ వాసవి ఆలయానికి మహిళా సంఘం అధ్యక్షురాలు అచ్యుత లక్ష్మిచే కలశ శిఖరాన్ని అందజేశారు.

హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌దే



కొండేపాడు ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



రావిపాడులో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

- ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించండి
- బాబు గ్యారంటీ, వారెంటీలను నమ్మకండి
- ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: చెప్పాడంటే..చేస్తాడంతే ప్రజల్లో విశ్వాసం సంపాదించుకున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చారని, ఎన్నికల కోసం గ్యారంటీ, వారంటీ అంటున్న చంద్రబాబు, ఆయన పొత్తు పార్టీలను నమ్మవద్దని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పెంటపాడు మండలంలోని బి.కొండేపాడు, రావిపాడు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులతో ఆయన ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఉన్నత విలువలతో కూడిన రాజకీయం, జగనన్న సొంతమన్నారు. ఏనాడూ పొత్తులతో అవకాశం లేకుండా ప్రజా సమస్యలే అస్త్రాలుగా ఆయన ప్రజల పక్షాన పోరాడారన్నారు. అధికారం చేపట్టిన ఆయన సంక్షేమంకోసం అహర్నిశలు శ్రమించారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన వ్యక్తికి ఓట్లు అడిగే ధైర్యం కూడా ఉంటుందన్నారు. ఈ ఎన్నికల్లో 175 స్థానాలు గెలవడం ఖాయమన్నారు. ఎన్నికల కోసం పొత్తులు పెట్టుకొని టీడీపీ కూటమి పనిచేస్తోందన్నారు. వలంటీర్ల ద్వారా అద్భుత పాలన అందుతుందున్న అక్కసుతో వారిని తీవ్రవాదులుగా టీడీపీ నాయకులు చిత్రీకరించడం సరికాదన్నారు. జన్మభూమి కమిటీల మాదిరిగా జగనన్న పాలన దోపిడీకి పాల్పడలేదన్న సంగతి ప్రజలకు క్షుణ్ణంగా తెలుసన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి తనను గెలిపించి, జగనన్నను మరోసారి సీఎంని చేసుకోవాలన్నారు. వెంకయ్యకాలువ నుంచి రామచంద్రపురం వరకు కోట్లాది రూపాయల నిధులతో రోడ్లు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. రావిపాడులో ఆయన మాట్లాడుతూ జగనన్నకు వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక అన్ని పార్టీలు కూటమిగా ఏర్పడుతున్నాయన్నారు. సీఎంగా జగనన్న వస్తే మరిన్ని పథకాలు ప్రజలకు నేరుగా అందుతాయన్నారు. రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చేందుకు నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా ఉమాబాలను గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, దేవరశెట్టి రాంబాబు, పాలా గణపతి, ములగాల రామసత్యనారాయణ, సొసైటీ మాజీ అధ్యక్షులు దేవ వెంకటరమణ, కైగాల గణపతి, గుండుమోగుల సాంబయ్య, మండల వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు కట్టుబోయిన కృష్ణప్రసాద్, కొలుకులూరి దర్మరాజు, ముప్పిడి సంపత్‌కుమార్, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు పెన్నాడ సూరిబాబు, పార్టీ నాయకులు మద్రే కృష్ణమూర్తి, పెన్నాడ రాఘవ, ఎంపీటీసీ సభ్యులు డి.సత్యనారాయణ, బొచ్చెల తాతారావు, దెయ్యం శ్రీనివాసరావు, కుంచే సుబ్రహ్మణ్యం, ఎస్సీ నాయకులు డెక్కపటి రమణ, బట్టు భరతాంజనేయులు, బండారు అప్పన్న, రాంబాబు, పాల్గొన్నారు.

పెంటపాడు: టీడీపీ ప్రభుత్వ కాలంలో రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి చంద్రబాబు నట్టేట ముంచారని, అది ఒక బూటకమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. రావిపాడు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి

ముగిసిన బార్ అసోసియేషన్ నామినేషన్లు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణ న్యాయవాదుల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికకు మంగళవారం నామినేషన్ల ప్రక్రియను చేపట్టారు. అధ్యక్ష పదవికి ఐదుగురు సీనియర్లు పోటీపడుతున్నారు. 30వ తేదీన ఎన్నిక జరగనున్నది. అన్ని స్థానాలకు నామినేషన్లు న్యాయవాదులు దాఖలు చేశారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసినట్లు ఎన్నికల అధికారులు పీతల సుధాకరరావు, పుట్టా వేణుగోపాల చౌదరి, మరపట్ల అజయ్, గుత్తికొండ శ్రీనివాసరావులు వివరాలను వెల్లడించారు.

ఏపీ పాలిసెట్-2024 ఉచిత కోచింగ్

పెంటపాడు: తాడేపల్లిగూడెం ఏపీ పాలిటెక్నిక్ ప్రభుత్వ కళాశాలలో ఏప్రిల్ 1 నుంచి పాలిసెట్ పరీక్షకు హాజరుకాబోయే విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు గూడెం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఫణీంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

పదో తరగతి పరీక్షలు ప్రశాంతం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పదో తరగతి పరీక్షలలో భాగంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో టౌన్, రూరల్, పెంటపాడుల్లో మంగళవారం ప్రశాంతంగా నిర్వహించారు. 18 సెంటర్ల్లో పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు జరిగింది. 3,902 మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను 3540 మంది హాజరైయారు. 362 మంది పరీక్షలకు హాజరుకాలేదు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు డీవైఈఓ కార్యాలయం సిబ్బంది వెల్లడించారు.

పేదల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- భవన నిర్మాణ కార్మికులతో ఆత్మీయ సమావేశం



భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణ పట్టం కడుదామని భవన నిర్మాణ కార్మికులు ముక్త కంఠంతో చెప్పారు. స్థానిక సిపాయిపేటలోని భవన నిర్మాణ కార్మికుల సంఘ భవనంలో నిర్మాణ కార్మికులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఉపముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యానారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అవసరమైన కార్యక్రమాలను జాబితా రూపంలో ఇచ్చారని వాటిని తాను అధికారంలోకి రాగానే నేరవేరుస్తామని తెలిపారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి అధికారంలో ఉన్న లేకపోయినా తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికి వారికి కావల్సిన సహాయం చేశానన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవించాలన్నదే తన లక్ష్యమన్నారు. గతంలో తెదేపా హయాంలో మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న వ్యక్తి పట్టణానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. తాను భూగర్భ డ్రెయినేజీ నిర్మాణం ప్రారంభిస్తే వారు వచ్చి దానిని నిలిపివేశారన్నారు. ఇప్పుడు తాను డ్రెయినేజీని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు ఎస్‌టీపీ ప్లాంటును నిర్మిస్తున్నామన్నారు. అభివృద్ధిని కాంక్షించే పట్టణ ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. నియోజకవర్గాన్ని ఇంతకు మించి అభివృద్ధి చేసేందుకు ప్రజలు తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొలుకులూరి ధర్మరాజు, కర్రి భాస్కరరావు, గుండుమోగుల సాంబయ్య, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు పాలూరి లక్ష్మణరావు, చినపాపారావు, అంకం భాస్కరరావు, దువ్వా శ్రీను, ఓవీ రాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ప్రమాణాలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖాదికారి జెడ్ వెంకటేశ్వరరావు

తణుకు టౌన్: రైతులు పండించిన దాళ్వా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏప్రిల్ నెల నుంచి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి జెడ్ వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం తణుకు మున్సిపల్ కార్యాలయంలో వ్యవసాయ, సహకార, సివిల్ సప్లయ్ సిబ్బందికి ధాన్యం కొనుగోలుపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం మద్దతు దర క్వింటాళ్లకు కామన్ రకం రూ. 2,183లుగా, ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాళ్లకు రూ. 2203లుగా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. ముఖ్యంగా టీఏలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సిబ్బంది, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సంచులను సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ శివరావు, తణుకు ఏడీఏ ఎంవీ రమేష్, ఏవో సీహెచ్ శ్రీనివాసరావు, సొసైటీల కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు, వ్యవసాయ సిబ్బంది, టీఏ, డీఈవోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

భీమవరం: ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు లయన్స్ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు అన్నారు. మంగళవారం భీమవరం లయన్స్ క్లబ్ విజిట్ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. మునిసిపల్ స్కూల్లో విద్యార్థులకు డాక్టర్ మౌనిక పరీక్షల నిర్వహించి కనగర్ల కిషోర్ సహాయంతో సమకూర్చిన మందులను ఉచితంగా అందజేశారు. అలాగే ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు గ్రైండర్లు, సైకిళ్లు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ దాట్ల రామరాజు, జోన్ చైర్మన్ నందమూరి రాజేష్, భీమవరం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నడింపల్లి మహేష్‌కుమార్ వర్మ, సెక్రటరీ బొండా రామకృష్ణరావు(రాంబాబు), కోశాధికారి కోట్ల నాని, వబిలిశెట్టి కనకరాజు, వేగిరాజు విశ్వనాథరాజు, కమలనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి రానివ్వద్దు



పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఎన్.శ్రీనివాసరావు

యలమంచిలి: వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి రానివ్వకుండా పంచాయతీ కార్యదర్శులంతా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ఎన్ శ్రీనివాసరావు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన వేసవిలో తాగనీటి ఎద్దడి రానివ్వకుండా తీసుకోవాలని నివారణ చర్యలపై పంచాయతీ కార్యదర్శులతో చర్చించారు. కాలువలు కట్టివేసే ముందు చెరువులకు తాగునీరి స్తారని ఆ సమయానికి చెరువుల్లో కనీసం 40 శాతం నీరు ఉండేలా ఇప్పుడే చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులకు సాగునీరిచ్చిన సమయంలో పూర్తి స్థాయిలో నింపాలన్నారు. పైప్‌లైన్ లీకేజీలు, కుళాయి లీకేజీలు ఉంటే వాటర్ ట్యాంకుల ద్వారా పంపిణీ చేసిన నీరు వృథా అవుతుందని, అందువల్ల లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మద్రిపూడి సురేష్‌బాబు, ఈఓపీఆర్డీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరుడిని దర్శించిన ఎంపీ అభ్యర్థి ఉమాబాల



వీరంపాలెం శైవక్షేత్రం విశిష్టతను ఉమాబాలకు వివరిస్తున్న గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని వీరంపాలెం బాలాత్రిపుర సుందరి ఆధ్యాత్మిక పీఠంలోని విశ్వేశ్వరస్వామిని మంగళవారం వైఎస్సార్‌సీపీ నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థిని గూడూరి ఉమాబాల కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆమె ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం పీఠం వ్యవస్థాపకులు గరిమెళ్ల వెంకటరమణ శాస్త్రి పీఠం విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల మహిళా అధ్యక్షురాలు నూనె రాధాకృష్ణకుమారి, నాయకుడు కేతిరెడ్డి రామచంద్రారెడ్డి, కొండుబోయిన ఏసు బోసీ తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ



మొగల్తూరు జాతీయ రహదారిలో తనిఖీ చేస్తున్న చెక్ పోస్టు సిబ్బంది

నరసాపురం రూరల్: ఎన్నికల్లో డబ్బు పంపిణీకి చెక్ పెట్టేందుకు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. దీంతో నరసాపురం నియోజకవర్గంలోకి అడుగు పెట్టాలంటే జాతీయ రహదారిపై మొగల్తూరు, రుస్తుంబాద, చిట్టవరం ప్రాంతాలతో పాటు పంటు రేవులోనూ ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను దాటాల్సి ఉంది. అయితే కనీస అవగాహనలేక ఆధారాలు లేకుండా నగదు పట్టుకెళ్లే వ్యాపారులు, బ్యాంకర్లు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఫ్లయిగ్ స్క్వాడ్ సిబ్బంది మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో తనిఖీలు ఉన్న దృష్ట్యా డబ్బు, నగదు రవాణా చేయాల్సి వస్తే ఆధారాలు వెంట తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. మంగళవారం మొగల్తూరు మండలం రామన్నపాలెం జాతీయ రహదారిపై ఫ్లయింగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో టీం లీడర్ ఎం శాంతి మౌనిక, ఏఎస్సై రాంజేంద్ర పాల్గొన్నారు.

చురుగ్గా పెంటపాడు- అలంపురం రోడ్డు మరమ్మతు పనులు



రాచర్ల వద్ద పెంటపాడు- అలంపురం రోడ్డు పనులు చేపడుతున్న దృశ్యం

పెంటపాడు: మండలంలోని దర్శిపర్రు, వల్లూరుపల్లి, రాచర్ల మీదుగా అలంపురం వెళ్లే రహదారి మరమ్మతు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ సందర్భంగా గోతులు పూడ్చి, వాటర్‌తో తడిపే పనులు ముమ్మరం చేశారు. దీంతో ప్రజలు కష్టాలు తప్పాయి. గత కొంతకాలంగా ఈ రోడ్డు అస్తవ్యస్తంగా ఉండటంతో ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా ప్రభుత్వ అదేశాల మేరకు పనులు ఊపందుకున్నాయి. దీంతో మిడ్‌లెవెల్ కాలువ మీదుగా ఉండే ఈ రహదారి గుండా వెళ్లే గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన ఎస్పీ



స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పరిశీలిస్తున్న ఎస్పీ వి.అజిత

భీమవరం: ఎన్నికల అనంతరం ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లు, లెక్కింపు కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ వి.అజిత మంగళవారం పరిశీలించారు. భీమవరంలోని ఎస్‌ఆర్‌కేఆర్, విష్ణు విద్యా సంస్థలను ఆమె పరిశీలించి మాట్లాడారు. లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన భద్రతపై అధికారులకు ఆదేశాలిచ్చారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై సూచనలు చేశారు. అదనపు ఎస్పీలు బి.భీమారావు, ఏటీవీ రవికుమార్, డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ ద్వారా పని దినాలు కల్పించాలి

పాలకొల్లు సెంట్రల్: డెల్టా ప్రాంతంలో దాళ్వా కోతలు వచ్చే వరకూ కార్మికులకు పనులు ఉండవని అలాంటి వారికి ఉపాధి హామీ ద్వారా పనులు కల్పించాలని ఏపీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాతిరెడ్డి జార్జి అన్నారు. మంగళవారం స్థానిక పట్టణంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జి మాట్లాడుతూ దాళ్వా కోతలు వచ్చే వరకూ కార్మికులకు పంట కాలువలు, మురుగు కాలువల పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఉపాధి హామీ పనుల్లో పాల్గొనే కార్మికులు అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయే వారికి ప్రభుత్వం నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు, బల్ల చిన వీరభద్రరావు, యడ్ల చిట్టిబాబు, కండెల్లి సోమరాజు, శేషపు ఆశ్రయ్య, జె.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత కుట్టు మెషిన్ శిక్షణ

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఉచిత కుట్టు మెషీన్ శిక్షణను మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు రొక్కాల నాగ బుజ్జి తెలిపారు. ఆదర్శ్ సంస్థ కార్యదర్శి రొక్కాల ఆశీర్వాదం పర్యవేక్షణలో పట్టణంలో శిక్షణ ఇచ్చి, ఉచితంగా సర్టిఫికెట్స్ అందజేస్తామని వెల్లడించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 63056 83467లను సంప్రదించాలని కోరారు.

ఇతరులకు సాయపడాలి



ప్రార్థనలు చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: ఇతరులకు సాయం చేయాలనే బృహత్తర లక్ష్యం పవిత్ర రంజాన్ పండుగ సారమని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పట్టణంలోని అంజుమన్‌భవన్‌లో మంగళవారం ముస్లిం సోదరులు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ముదునూరి పాల్గొన్నారు. మత గురువులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ నరసాపురం ప్రాంతంలో వందల ఏళ్లనాటి దర్గాలు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ముస్లిం సోదరులు పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మమేకమయ్యారని చెప్పారు. అంజుమన్ సంఘ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్ మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు.

ముగిసిన వైద్యనాథేశ్వరస్వామి కల్యాణోత్సవాలు



పెనుమర్రు శివాలయం వద్ద కాషాయ చీరలు ధరించి భోజనాలు వడ్డిస్తున్న మహిళలు

యలమంచిలి: పెనుమర్రు గ్రామంలోని శ్రీ ఉమా వైద్యనాథేశ్వరస్వామి కల్యాణోత్సవాలు మంగళవారం రాత్రి జరిగిన అన్నసమారాధనతో ముగిశాయి. మహిళలంతా కాషాయ చీరలు ధరించి భోజనాలు వడ్డించారు. ఈ నెల 21న యాజ్ఞిక బ్రహ్మ బాదంపూడి చిరంజీవిశర్మ బ్రహ్మత్వంలో ఆలయ అర్చకులు బాదంపూడి వరప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో దేవేరుల కల్యాణోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ నిర్మాత పాత్తూరి సోమరాజు, వెంకట సుబ్బలక్ష్మి దంపతులు పీటలపై కూర్చుని ఈ కల్యాణం నిర్వహించారు. కల్యాణోత్సవాలలో భాగంగా ప్రతి రోజూ ఉదయం స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. విశిష్టంగా పంచదారాభిషేకం, రథోత్సవం, జ్యోతి లింగార్చన, గ్రామ బలిహరణ, త్రిశూల స్నానం, వసంతోత్సవం, పుష్పోత్సవం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ సతీష్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

దివ్యాంగులను ఆదుకోవాలి



భవిత దివ్యాంగుల కేంద్రంలో అన్నసమారాధన

తాడేపల్లిగూడెం (టీఓసీ): అల్లా ఆశీస్సులు దివ్యాంగులకు అందాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా భవిత దివ్యాంగుల కేంద్రంలో మంగళవారం దివ్యాంగుల పిల్లలకు దాతలు షేక్ ఇస్మాయిల్, ఆశా దంపతులు అన్నదానం నిర్వహించారు. భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కే బాలీశ్వరయ్య, చంద్రకుమారి, నాగలక్ష్మి, కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.